# Earthquake relief assistance to Türkiye

February 06, 2023

## తుర్కియేకు భూకంప ఉపశమన సహాయం

ఫిబ్రవరి 06, 2023

తీవ్ర భూకంపం బారిన పడిన తుర్కియే కోలుకునేందుకు తోడ్పడేలా సాధ్యమైనంత మేరకు అన్ని విధాలుగా సహాయాన్ని అందించాల్సిందిగా ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ ఆదేశించిన నేపథ్యంలో తక్షణ సహాయక చర్యలపైప్రధాని ప్రిన్సిపల్ సెక్రటరీ డా. పి.కె. మిశ్రా నేడు సౌత్ బ్లాక్‌లో సమావేశం నిర్వహించారు. సహాయక సామగ్రి ఎన్‌డీఆర్‌ఎఫ్ సెర్చ్ & రెస్క్యూ బృందాలు మరియు వైద్య బృందాలను రిపబ్లిక్ ఆఫ్ తుర్కియే ప్రభుత్వ సమన్వయంతో తక్షణం పంపాలని ఈ సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు.

భూకంప ప్రభావిత ప్రాంతాల్లో సెర్చ్ &రెస్క్యూ కార్యకలాపాలు నిర్వహించేందుకు 100 మంది సిబ్బంది, ప్రత్యేక శిక్షణ పొందిన డాగ్ స్క్వాడ్‌లు మరియు అవసరమైన సామగ్రితో కూడుకున్న రెండు ఎన్‌డీఆర్‌ఎఫ్ బృందాలు భూటాన్‌కు వెళ్లేందుకు సన్నద్ధంగా ఉన్నాయి. అవసరమైన ఔషధాలతో పాటు సుశిక్షితులైన వైద్యులు మరియు పారామెడిక్స్‌తో వైద్య బృందాలను కూడా సిద్ధం చేస్తున్నారు. రిపబ్లిక్ ఆఫ్ తుర్కియే ప్రభుత్వం మరియు అంకారాలోని భారత ఎంబసీ అలాగే ఇస్తాంబుల్‌లోని కాన్సులేట్ జనరల్ కార్యాలయాల సమన్వయంతో సహాయక సామగ్రి పంపబడుతుంది.

ఈ సమావేశంలో క్యాబినెట్ కార్యదర్శితో పాటు హోం వ్యవహారాలు, ఎన్‌డీఎంఏ, ఎన్‌డీఆర్‌ఎఫ్, రక్షణ, ఎంఈఏ, పౌర విమానయానం, మరియు ఆరోగ్యం & కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖల అధికారులు కూడా పాల్గొన్నారు.

**న్యూఢిల్లీ**
**ఫిబ్రవరి 06, 2023**

DISCLAIMER: This is an approximate translation. The original is available in English on MEA's website and may be referred to as the official press release.